19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 22 డిసెంబర్ 2024 పేజీలు : 8

జిల్లా పోలీసు కార్యాలయము, జగిత్యాల

ధ్యానం, యోగాతో

మానసిక, శారీరక ఆరోగ్యం

-జగిత్యాల జిల్లా ఎస్పీ
అశోక్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 21 : సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం, యోగా అని, వీటితో మానసిక, శారీరక ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సంద ర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం,యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం ,యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు , సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చనన్నారు. ఈ 2లో

ప్రజలకు మెరుగైన

వైద్య సేవలు అందించాలి

-పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచండి
-మాతా శిశు మరణాలను నివారించాలి
-ఆరోగ్య మహిళపై విస్తృత అవగాహన కల్పించాలి
-కలెక్టర్ పమేలా సత్పతి

చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 21 : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని ఆదేశించారు. నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు.

ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి

తమ తమ పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్లు దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు.బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చన్నారు.శుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు.ప్రతివారం 2లో

గంజాయి విక్రయిస్తున్న

ఇద్దరు నిందితుల అరెస్టు

-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్
-ఇద్దరు నిందితుల వద్ద నుండి 2కిలోల 270 గ్రాముల గంజాయి స్వాధీనం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 21: జగిత్యాల జిల్లా కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన కళ్యాణం ఉదయ్, ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం పిప్రి గ్రామానికి చెందిన మాడవి జనకరావ్ అనే ఇద్దరు నిందితులు శనివారం పట్టణంలోని రాజీవ్ బైపాస్ రోడ్డు, ఆర్డీవో చౌరస్తా వద్ద గంజాయి విక్రయించడానికి వచ్చారని పక్కా సమాచారంతో పోలీసులు అనుమాన స్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీలు నిర్వహించారని తెలిపారు. కళ్యాణం ఉదయ్ వద్ద నుండి 1కిలో 120 గ్రాముల మాడవి జనకరావ్ వద్ద నుండి 1కిలో 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. యువత పెడదారి పట్టి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గం జాయి విక్రయించినా, 2లో

నర్సరీల్లో పండ్ల మొక్కలను పెంచాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్
బి. సత్యప్రసాద్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 21 : గ్రామాల్లోని నర్సరీల్లో పండ్ల మొక్కలను పెంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో, బతికేపల్లి గ్రామంలో శనివారం పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం కంపోస్ట్ డంపింగ్ యార్డులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని సూచించారు. వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయంలో ఇబ్బంది లేకుండా చూడాలని, మూత్రశాల గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రహరీ గోడ వరకు పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కలు తొలగించి మంచి మంచి పూల మొక్కలను పెట్టాలని సూచించారు. డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. డంపింగ్ యార్డ్ చుట్టూ పరిశీలుస్తూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పెగడపల్లి మండలం ఐతుపెల్లి గ్రామంలో నర్సరీని, అలాగే జామ తోటను పరిశీలించి, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. ఇంకా రకరకాల పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తి పై కేసు నమోదు

చురకలు విలేఖరి బుగ్గారం,డిసెంబర్ 21 : కులం పేరుతో దూషించిన వ్యక్తిపై బుగ్గారం పోలీసులు కేసు నమోదు చేశారు బుగ్గారం గ్రామానికి చెందిన జక్కుల లింగయ్య అనే వ్యక్తి జలగం ఉమేష్ సాగు చేస్తున్న పొలం వద్ద గొడవ పెట్టుకుని కులం పేరుతో దూషించి తనను అవమానించాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

అల్ఫోర్స్‌లో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 21 : జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలల్లో శనివారం ముందస్తు గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహకులు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రం పట్ల మక్కువ పెంచుకోవాలని, ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషనాత్మకంగా గ్రహించి సాధన చేసి దానిపై పట్టుసాధించి విజయ అవకాశాలను మెరుగు పర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామనుజన్ అడుగుజాడల్లో పయనించి ప్రతిభ కనబర్చి అగ్రగామి నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో అల్ఫోర్స్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితశాస్త్రంలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించాలి



చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 21 : నేటి సమాజంలో గణితశాస్త్రం ప్రాముఖ్యత ఎంతో ఉందని విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రావీణ్యం సాధించాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ జే. వేణుగోపాల్ రావు అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని ముందస్తుగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాలైన మాథ్స్ మోడల్, ప్రాజెక్ట్, ఆక్టివిటీస్,క్విజ్ పోటీలు, మెమరీ టెస్ట్,ఫార్ములా టెస్టు లను నిర్వహించారు. నిజజీవితంలో గణితం యొక్క అవసరం చాలా ఉందని గణితం లేనిదే ఏ పని చేయలేము అని విద్యార్థులకు గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన...

మొదటి పేజీ తరువాయి....సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో మాతా శిశు మరణాలు జరగ కుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 29,712 మందికి ఆరోగ్య మహిళ కింద పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ వో వెంకటరమణ తెలిపారు. ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా, డిప్యూటీ డీఎంహెచ్ ఓ చందు, డీఐఓ సాజిదా, పీఓ డీటీ టీ ఉమశ్రీ,మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం అభినందనీయం

చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 21 : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని మండల విద్యాధికారి రాఘవులు అన్నారు. శనివారం రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కన్నవేణి మల్లారెడ్డి కుమారుడు రిషిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలకు రూ.10 వేల విలువైన ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారు. అనంతరం పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్లిన రాజమని, గంగాధర్, డిఎస్సీ 2024 లో ఉపాధ్యాయుని గా ఎంపికైనా దొమ్మటి వెంకటేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాట్లవాయి ప్రధానోపా ధ్యాయులు భోగ రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచ్ చిన్న మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కిషన్ రావు,మాజీ ఉప సర్పంచ్ మహబూబ్,పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు మదన్మోహన్ రావు, గ్రామస్తులు స్వామి రెడ్డి,వెంకటేష్ ఇబ్రహీం,గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన సింగరేణి రెస్క్యూ టీం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు జార?ండ్ రాష్ట్రంలోని కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ దన్బాద్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ ఆఫ్ సేఫ్టీ గారు పాల్గొని బహుమతులు అందజేశారు. సింగరేణి సంస్థ నుండి పాల్గొన్న టీములు ద్వితీయ బహుమతిని పొందడంతో పాటు అనేక వ్యక్తిగత బహుమతులను కూడ గెలుపొందారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని రెస్క్యూ సేవలలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ ను ఘనంగా సన్మానించి బహుమతిని అందజేసారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరరావు సూపర్డెంట్ ఆఫ్ రెస్క్యూ మైన్స్, మాధవరావు ఇన్స్పెక్టర్, నరసింహమూర్తి తో పాటు 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీస్ పూర్తి చేసుకున్న పర్సన్స్ దొంత వెంకటేశ్వర్లు, చల్లా రవీందర్ రెడ్డి, ఎలిగేటి ఆనందం నీలం రవి, మహ్మద్ రఫీ భూతల లింగా రావు, కాంతల మల్లారెడ్డి, పెరాల శ్రీనివాస్, అకుల కృష్ణమూర్తి, కన్నం సాంబయ్య,తిరుమల రావు, జిల్లాల సమ్మిరెడ్డి, ఐత శ్రీనివాస్ , బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహ్మద్ ఖాసిం, కట్కూరి రవీందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

గంజాయి విక్రయిస్తున్న

ఇద్దరు నిందితుల అరెస్టు

మొదటి పేజీ తరువాయి..... సేవించినా, సరఫరా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని, గంజా యి విక్రయించే, సేవించే, సరఫరా చేసే వారి వివరాలు తెలిస్తే స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని, వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ మన్మధరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానం, యోగాతో...

మొదటి పేజీ తరువాయి.... సందర్భంగా యోగ శిక్షకులతో కలసి ఎస్పీ, అధికారులు,సిబ్బంది ధ్యానం , యోగా చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు, సిఐలు శ్రీనివాస్ ,రామ్ నర్సింహారెడ్డి, అరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబడ్దార్

చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21: మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై నిన్న బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం వాసు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గారు హుస్నాబాద్ పారిపోలేదని కరీంనగర్ పార్లమెంటు పరిదిలో ఎక్కడైనా పోటీ చేసి గెలిచే దమ్ము ఉన్న వ్యక్తి అని నిరూపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. శాసనసభ లో కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మొదటిసారి అనే పదాన్ని ప్రస్తావించడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఆనాడు మొదటిసారి ఎంపీ గా గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్ గా, ఈనాడు మొదటిసారి ఎంఎల్ఏ గా గెలిచి ప్రభుత్వంలో కీలక మంత్రి గా మరియు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి ఇంచార్జి మంత్రిగా స్థానం పొందారు అంటే వారి పట్ల అధిష్టానానికి ఉన్న విధేయత, గౌరవం, గుర్తింపు అని అన్నారు. దీన్ని తోటి కరీంనగర్ బీసీ బిడ్డగా గర్వపడాల్సింది పోయి, అభినించాల్సింది పోయి ఓర్వలేని తనం తో విమర్శలు చేస్తున్నారన్నారు.

కరీంనగర్ మల్టీపర్పస్ పార్కుకు

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టాలి

-మీటర్లు బిగించడంతో నల్ల ప్రెషర్ తగ్గింది

-తన ఇంటి ముందు సిసి రోడ్డు నిర్మాణానికి నాలుగు ఏండ్లుగా ఎందుకు పెండింగ్లో పెట్టారు

-ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా విజ్ఞప్తి

చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 21: కరీంనగర్ నగరంలో నడిబొడ్డున నగరానికి తలమానికంగా ఇటీవలే ఆధునిక హంగులతో నిర్మించిన మల్టీపర్పస్ పార్క్ కు ప్రముఖ శాస్త్రవేత్త మిస్సైల్ మ్యాన్ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా విజ్ఞప్తి చేశారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమె పలు సమస్యలపై గలమెత్తారు. మల్టీపర్పస్ పార్క్ కు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెడితే అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉంటుందన్నారు హౌసింగ్ బోర్డు కాలనీ నీటి ట్యాంక్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద నల్లాలకు మీటర్లు బిగించే పథకం విఫలమైందని నల్లాలకు మీటర్లు బిగించడంతో నల్లా ప్రెషర్ తగ్గిపోయి తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని నల్ల ప్రెషర్ను పెంచాలని డిమాండ్ చేశారు హౌసింగ్ బోర్డ్ నీటి ట్యాంకు సైతం మీటర్ పెట్టాలని కోరారు ఎందుకంటే మంచినీరు దుర్వినియోగం అవుతుందని ఆరోపించారు. బయటి అవసరాలకు ఈ నీటిని వాడుకోకుండా నగరంలోని ప్రతి నీటి ట్యాంకు సైతం మీటర్లు బిగించాలని చెప్పారు. ఉన్నప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా తన ఇంటి ముందు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా అలుపెరగకుండా మున్సిపల్ కౌన్సిల్లో విజ్ఞప్తి చేస్తే అది నేటికీ అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఒక కో ఆప్షన్ సభ్యురాలి మాటకు విలువ లేనప్పుడు ఇక కౌన్సిల్లో, సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ విధమైనటువంటి పనులు జరుగుతాయో, ఎవరి మాట వింటారో, ఎవరు చెబితే ప్రాధాన్యత ఉంటుందో, పాలకవర్గానికి, అధికార వర్గానికే తెలియాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన తన ఇంటి ముందు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేయకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయిస్తానని హెచ్చరించారు.

ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

-విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి

-ప్రిన్సిపల్ స్వప్న

చురకలు విలేఖరి బుగ్గారం, డిసెంబర్ 21 : గణితం సబ్జెక్టు పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని ప్రిన్సిపల్ సప్న అన్నారు. శనివారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు పురస్కరించుకొని ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చే అన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లలో మ్యాథమెటిక్స్ అనే సబ్జెక్టు చాలా ప్రాముఖ్యం కలిగి ఉంటుందని ఎక్కువ మార్కులు పొందాలంటే మ్యాచ్ తప్పనిసరిగా రావాలని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు అంతేకాకుండా మ్యాచ్ కాలిక్యులేషన్స్ చేస్తే మెదడు ఎంతో చురుకుగా పని చేస్తుందని విద్యార్థిని విద్యార్థులందరూ మాథ్స్ సబ్జెక్ట్ ని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలను వారు చేసిన కృషి సేవలను గుర్తు చేసుకున్నారు రకరకాల గణిత పజిల్స్, క్విజ్ పోటీలు లో పాల్గొని విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి ,డైరెక్టర్ తిరుపతిరెడ్డి ,రాజ్యలక్ష్మి, ఇన్చార్జి మల్లికార్జున్, ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పాఠశాలలో గణితదినోత్సవ వేడుకలు

-ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

HAPPY MATHEMATICS DAY
SRINIVASARAMANUJAN
1887-1920
1729

చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (21) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రాపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ప్రభుత్వ,ప్రవేటు పాఠశాల లో డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా గణిత దినోత్సవాన్ని జరుపుకున్న ఇబ్రహింపట్నం మౌడల్ స్కుల్ లో మాథ్స్ టీచర్స్ లను శాలువ,పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ , ఉపాధ్యాయులు మహేష్, నరేష్, ఆకు రాజేందర్, శివ ,రాము, రాకేష్ ,అనిల్, గంగాధర్, స్వర్ణలత , సరిత , ప్రణవి,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ద్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

-వేములకుర్తిలో ద్యాన దినోత్సవ వేడుకలలో న్యువిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మల తిరుపతి

చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (21) : ద్యానం ద్వారా సంపుర్ణ అరోగ్యం లభిస్తుందని, ప్రతి వ్యక్తి ప్రతి రోజు ధ్యానం చేసి సంపుర్ణ అరోగ్యం తో ఉండలని న్యువిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మల తిరుపతి అన్నారు. శనివారం ప్రపంచ ద్యాన దినోత్సవం సందర్భంగా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో న్యువిజన్ స్కూల్, లక్ష్మినర్సింహ,సర్వత్మ ముదు పిరమిడ్ లలో ద్యానం దినోత్సవం జరిగింది. అనతరం విధ్యర్దులకు, ద్యానులకు మిఠాయిల పంపిణీ చేశారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతు శాకాహారం ద్వారా పూర్తిస్థాయి ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి జీవిని ప్రేమించి భూమిపైన బతకని వ్వాలని సూచించారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ధ్యాన మహా గురువు పూజలు కీర్తిశేషులు శుభాష్ పత్రీజీ ఆదేశించిన వీధి విధానాలను అను సరిస్తూ మానవాళి ముందుకు నడ వాలని తిరుపతి సూచించారు. ఈ కార్యక్రమంలో ద్యానులు కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, కుమ్మరి పెళ్ళి నర్సయ్య, కిషన్,బర్కం సత్యనారాయణ,కట్ట రాజగౌడ్,నలిమేల రాజం,కట్కం నార యణ, గాంధారి శ్రీకాంత్ ,ఉపాధ్యాయులు ద్యానులు పాల్గొన్నారు.

వేదింపుల కారణంగా మహిళా ఆత్మహత్యాయత్నం

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 21 : ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన గడ్డం పద్మ అనే మహిళా వేధింపుల కారణంగా శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.తేదీ 21. 12. 20 24 రోజున రాజన్నపేట గ్రామానికి చెందిన గడ్డం సాయికుమార్ తండ్రి బాబు వయసు 24 సంవత్సరాలు కులం ఎస్సీ మాల అను అతను పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇచ్చిన విషయం ఏమనగా వారికి రాజన్నపేట గ్రామంలో 3-10 నెంబర్ పై రెండు గంటల స్థలంలో ఒక పాత ఇల్లు కలదని అది పాతబడి కూలిపోగా అదే స్థలంలో గ్రామపంచాయతీ పర్మిషన్తో కొత్త ఇల్లు కట్టుకుంటుండగా వారి ఇంటి దగ్గర వ్యక్తి అయినా రెడ్డి మల్ల సత్యనారాయణ అను అతను వారు ఇల్లు కట్టుకున్న స్థలం వారికి చెందుతుందని తరచూ ఇబ్బందుల గురిచేస్తూ ఫిర్యాదు తల్లి అయినా గడ్డం పద్మను తరచూ ఇబ్బందులకు గురి చేస్తుండగా వారు సిరిసిల్ల కోర్టును ఆశ్రయించగా కోర్టులో జడ్జిమెంట్ ఫిర్యాదుకు అనుకూలంగా రావడం జరిగిందని అయినా కానీ రెడ్డి మల్ల సత్యనారాయణ తరచు ఇబ్బంది గురిచేస్తూ శనివారం ఉదయం 10 గంటలకు ఫిర్యాది తన తల్లి పద్మ కలిసి ఇంటి నిర్మాణ పని చేసుకుంటుండగా అక్కడికి రెడ్డి మల్ల సత్యనారాయణ ,అతని తండ్రి ప్రకాష్ ,తల్లి సత్తవ్వలు కలిసి వచ్చి చెప్పరాని విధంగా తిడుతూ, ఫిర్యాది తల్లిని చస్తే అట్టి భూమి వారికే అవుతుందని నువ్వు ఏదన్న పురుగుల మందు తాగి చావమని బెదిరించగా , ఫిర్యాది తల్లి అయినా గడ్డం పద్మ తన ఇంటిలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా ఆమె కుమారుడు వెంటనే ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయిస్తున్నామని తెలుపగా దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

ఆహారం ఉత్సవ పోషకుల సమావేశం

చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (21) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మౌడల్ స్కూల్ లో డిసెంబర్ నెల మూడో శనివారన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పేరెంట్, టీచర్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో 100 మంది పేరెంట్స్ పాల్గొనడం జరిగింది. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పోషకులకి మరియు విద్యార్థులకు పోషక విలువలను గురించి బలవర్ధక ఆహారం గురించి సైన్స్ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ , ఉపాధ్యాయులు మహేష్, నరేష్, ఆకు రాజేందర్, శివ ,రాము, రాకేష్ ,అనిల్, గంగాధర్, స్వర్ణలత , సరిత , ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి

ప్రభుత్వ ఉన్నత పాఠశాల
ధర్మపురి, జి॥జగిత్యాల

చురకలు విలేఖరి,ధర్మపురి, డిసెంబర్,21 : ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా విద్యాధికారి కె. రాము ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు డా. గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ కి చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ రేణుక దయానంద రెడ్డి 30 వేల రూపాయల విలువ గల పుస్తకాలు మరియు ఒక బీరువాను అందించారు. ఈ సందర్భంగా విద్యాధికారి దాతలను అభినందిస్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్. సీతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపెల్లి గణేశ్, జ్యోతి, వంశి, రమేష్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పిఎచ్ఎస్ వెల్గటూర్‌లో ఫుడ్ ఫెస్టివల్

చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 2 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల ఆహార పదార్థాలను తయారు చేసి స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఆహార పదార్థాలలో ఉండే పోషకాల గురించి అవగాహన కల్పించేం దుకు ఏర్పాటు చేశామని ఎచ్ ఎం నందయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి గుమ్ముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత మేధావి రామానుజన్ వేడుకలు

MATHEMATICS DAY
Dec 22nd
GOUTHAMA HIGH SCHOOL

చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, డిసెంబర్ 21 : జగిత్యాల పట్టణంలోని గోవింద్ పల్లి గౌతమ ఉన్నత పాఠశాలలో ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి అన్నారు. జగిత్యాల పట్టణంలోని గౌతమ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ జయంతిని పురస్కరంచుకుని విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు చైర్ పర్సన్ చేత బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని ప్రపంచం గర్వించదగ్గ మహా మేధావి శ్రీనివాస రామానుజన్ అని మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రేణుక, చైర్మన్ కైలాసం, కరస్పాండెంట్ అన్నపూర్ణ ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుల లొంగుబాటు

చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 21 : ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని గుట్టలో జరిగిన హత్య కేసులో నిందితులైన ఇద్దరు వ్యక్తులు శనివారం ధర్మపురి పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన వేరెళ్ల గోపాల్, వేరెళ్ల గ్రామానికి చెందిన గండికోట శేఖర్ అనే ఇద్దరు ఉత్తరప్రదేశ్కు చెందిన రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ను హత్య చేశారు. కేసు వివరాల్లోకి వెళితే రెండు నెలల క్రితం నేరెళ్ల గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మణ్ మరదలును ఇబ్బంది పెడుతున్న తోకల గంగాధర్ను హత్య చేయించడానికి కమలాపూర్ గ్రామానికి చెందిన వేరెళ్ల గోపాల్ను ఆశ్రయించగా. నేరెళ్ల గోపాల్, గండికోట శేఖర్ వారికి పరిచయం ఉన్న ఉత్తరప్రదేశ్కు చెందిన రాహుల్ సూర్యప్రకాష్ సింగ్తో మాట్లాడి తోకల గంగాధర్ను హత్య చేయిస్తామని, తోకల గంగాధరన్ను హత్య చేయడానికి రూ. 4లక్షలకు రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ సుపారీ మాట్లాడుకున్నారు. కొన్ని రోజుల తర్వాత తోకల గంగాధర్ హత్య విషయమై మెరుగు లక్ష్మణను నేరెళ్ల గోపాల్ అడుగగా ఎవరిని హత్య చేసే అవసరం లేదని చెప్పడంతో రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ తనకు మాట్లాడుకున్న రూ. 4లక్షల సుపారీ డబ్బులు నేరెళ్ల గోపాల్ ఇవ్వాలని లేనిపక్షంలో నేరెళ్ల గోపాల్ తండ్రి రమేష్న్ను చంపేస్తానని రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ బెదిరింపు పాల్పడ్డాడు. దీంతో రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ను చంపాలనే ఉద్దేశ్యంతో అతనిని ముంబాయి నుండి నేరెళ్లకు రప్పించి నేరెళ్ల గోపాల్, గండికోట శేఖర్లు డిసెంబర్ 13న రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ను ఓకారులో నేరెళ్ల సాంబశివుని గుట్ట వద్దకు తీసుకెళ్లి గోపాల్ అక్కడే రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ను తలపై బండరాయితో కొట్టి హత్య చేశాడు. హత్య అనంతరం రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ మృతదేహాన్ని బట్టపల్లి పోతారం గ్రామ శివారులోని అటవీప్రాంతానికి తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగలబెట్టారు. శనివారం నిందితులైన నేరెళ్ల గోపాల్, గండికోట శేఖర్లు రాహుల్ సూర్యప్రకాష్ సింగ్ను తామే హత్య చేశామని వేగాన్ని ఒప్పుకొని పోలీసుల ముందు లొంగిపోయారు. శనివారం సంఘటన స్థలాన్ని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్, శ్రీధర్ రెడ్డిలు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

DISTRICT LEVEL
CM'S
24
anaba

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ పెద్దపల్లి జిల్లాస్థాయి టోర్నమెంట్స్ ఈరోజు సాయంత్రం ముగిసాయి. వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందిన జట్టులకు, విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థాయిలో నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ టోర్నమెంట్స్ ను ప్రవేశపెట్టారని చెప్పారు. ఇది క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నామని చెప్పారు. క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో క్రీడారంగం అభివృద్ధికి మునుముందు కూడా తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, అబ్బయ్య గౌడ్ చిలుక సతీష్ డివైస్ఓ సురేష్, ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పిఈటిలు, పాల్గొన్నారు.

అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 21 : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ శనివారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల సభ్యుల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమీషా అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని ఇలాంటి మాటలు మళ్ళీ పునరావృత్తం కావద్దని తాను మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోడిపల్లి సురేష్ ,పసుల కృష్ణ ప్రసాద్, దామకొండయ్య, ఉయ్యాల నర్సయ్య, మగ్గిడి వెంకట్, పోట్ట లక్ష్మణ్ ,పోట్ట దేవదాస్, పొట్ట ప్రేమ్ కుమార్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మోర్తాడ్ రాజశేఖర్, శనిగారపు రాజేష్ ,మ్యకల మహేష్ పాల్గొన్నారు.

పోషకాహారంతో విద్యార్థుల్లో మానసిక ఎదుగుదల

చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 21 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలోశనివారంవిద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులతో ఆహారోత్సవ సమావేశం నిర్వహించారు.పిల్లలు ఆరోగ్యం గా ఉండాలంటే పౌష్టిక సమతు ల్య ఆహారం అవసరమని,విద్యా ర్థులు శారీరకంగా, మానసికంగా ఎదగడం కోసం తల్లిదండ్రులు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని ప్రిన్సి పాల్ కృష్ణ ప్రసాద్ వివరించారు. విద్యార్థులకు పోషకాహారం అందించే విదంగా చర్యలు తీసుకొనుటకు గాను ప్రభుత్వం ఆహారోత్సవ సమావేశలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజానీతి శాస్త్ర అధ్యాపకులు మునిందర్ సాంఘిక అధ్యాపకు లు సదానందం, ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (21) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ గారి అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అయన అభిమానులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, గడ్డం శేఖర్ రెడ్డి, బద్ధం వినయ్ రెడ్డి, గూడ శ్రీకాంత్ రెడ్డి, కంతి ప్రమోద్, దుదిగం గంగాధర్, నోముల రంజిత్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి,తిపిరి అశోక్, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినరైజ్ ప్లాంట్‌కు నిధులు మంజూరు చేయండి

-సీఎం రేవంత్ రెడ్డి కోరిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 21 : ధర్మపురి పట్టణ మురికి నీరు గోదావరినదిలో కలవకుండా వాటర్ సినరైజ్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి, నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతూ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి పట్టణంలోని పవిత్ర గోదావరి నదిలోకి మురికి నీరు నేరుగా చేరి పుష్కరఘాట్ల వద్ద నీరు కలుషితమై దుర్వాసన వస్తుందని దీంతో యాత్రికులు, భక్తులు అసౌకర్యంకల్గుతుందన్నారు. మురికి నీటిని శుద్ధి చేయడానికి వాటర్ సినరైజ్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరగా, ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే

-కేటీఆర్ పై అక్రమ కేసులు కావు అవి సక్రమమైన కేసులే
-అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం ఖబర్దార్ కేటీఆర్
-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 21 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పై అక్రమ కేసులు కావని అవి సక్రమమైన కేసులేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం కేటీఆర్ ను ముట్టుకుంటే అగ్నిగుండం చేస్తామని ప్రెస్ మీట్ లో మాట్లాడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తప్పు చేయనప్పుడు కేటీఆర్ హైకోర్టుకు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు అసెంబ్లీలో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పనిగట్టుకొని దళితుడైనందున స్పీకర్ పోడియం వద్దకు మాటిమాటికి పోతున్నారని మండిపడ్డారు. ఊరు మీద వదిలేసిన ఆంబోతు లెక్క దున్నపోతు లాగా రాష్ట్రాన్ని దోసుకు తిన్నారని ఆయన ఆరోపించారు. అవినీతికి పాల్పడిన ప్రతి వ్యక్తిని పట్టుకొని జైలుకు పంపించడం జరుగుతుందని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని దోచుకు తిన్న పార్టీ ఏదైనా ఉన్నదంటే అది బీఆర్ఎస్ పార్టేనన్నారు . గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ ఎస్ పార్టీ 7 లక్షల కోట్ల కు పైగా అప్పులు చేసి తెలంగాణ ప్రజలపై భారం మోపపిందని ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీ పార్టీకే దక్కిందన్నారు.తెలంగాణ రైతులకు రుణమాఫీ చేసింది కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతుందన్నారు. పది నెలల్లోనే సుమారు 55000 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మరికొన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కావురం గుండాయిజం మాటలు మాట్లాడడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీ అని సముద్రం లాంటి పార్టీని పట్టుకొని తెలంగాణ రాష్ట్రంలోనే అతి చిన్న పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ నిందలు వేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు . గతంలో రాజకీయాల్లోకి రాకముందు కేటీఆర్ ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఎన్ని అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బకాయిలు పెట్టింది మీ ప్రభుత్వం కాదా అని అయన దుయ్యబట్టారు. బకాయిలను ఒకవైపు చెల్లించుకుంటూనే మరోవైపు అభివృద్ధిని సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతుందని పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఉన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

-అంబేద్కర్ అవార్డు గ్రహీత ఇరుగు రాళ్ల శ్రీనివాస్

అంబేద్కర్ అవార్డు గ్రహీత సింగరేణి

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : పార్లమెంటులో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా ప్రసంగించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డాక్టర్ బాబాసాహెబ్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కేంద్ర కమిటీ సభ్యుడు కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగు రాళ్ల శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశ శాంతి భద్రతులకు విఘాతం కలిగించే విధంగా ప్రసంగించినందుకు వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అంబేద్కర్ పై ఎటువంటి కామెంట్లు చేసిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని ఎంపీ పదవికి రాజీనామా చేయాలని లేనిపక్షంలో అంబేద్కర్ వాదుల కోపాగ్నికి బలి అయితావు అని హెచ్చరించారు..

ఘనంగా ఎమ్మెల్యే
పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 21 : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం వీణవంక మండల కేంద్రం లో కేక్ కట్ చేసి ఘనంగా బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహిం చారు. వారు మాట్లాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో ఉండాలని, రానున్న బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. హుజరాబాద్ నియోజకవర్గం కౌశిక్ రెడ్డి హాయంలోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.సిఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి,నీల కుమారస్వామి,మాడ సాదవ రెడ్డి, ముసిపట్ల తిరుపతి రెడ్డి, రాయిశెట్టి శ్రీనివాస్, వోరెం భాను చందర్,వోరెం మధు, తాళ్ల పెల్లి మహేష్ గౌడ్,నాగిడి సంజీవరెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,ఎండి యాసిన్, భూమయ్య, పార్లపల్లి తిరుపతి,తిప్పని ప్రశాంత్ గౌడ్, శరత్ రెడ్డి,ఇప్పలపల్లి మధుసూదన్ రెడ్డి, నీల శ్రీకాంత్, కొండల్ రెడ్డి,బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో
టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పూజలు

చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్(21) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మాపూర్ తండా లో అభయ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పాల్గొన్ని స్వామి వారికీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం కమిటీ సభ్యులు సుజిత్ రావును శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,భూక్యా మహిపాల్ నాయక్,బిక్కు నాయక్,దేవేందర్ నాయక్,సంజీవ్ నాయక్,సురేష్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్,టీపీసీసీ సోషల్ మీడియా కన్వినర్ కట్ట మనోజ్,ముక్కెర శ్రీనివాస్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,యండి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంపౌండ్ వాల్ ఫ్లోరింగ్ నిర్మాణ పనుల పరిశీలన

-పరిశీలించిన మసీదు కమిటీ

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 21 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను ఫ్లోరింగ్ పనులను మజీద్ కమిటీ శనివారం పరిశీలించారు.ఈదుగా వద్ద మజీద్ కమిటీ జమ చేసుకున్న ఐదు లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ ఫ్లోరింగ్ పనులను చేపడుతున్నట్లు మజీద్ కమిటీ తెలిపింది.ఈదుగా వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఫ్లోరింగ్ నిర్మాణానికి నిధులు ఇప్పించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టించుకోని ఇప్పటికైనా ఇప్పించాలని మజీద్ కమిటీ ప్రతినిదులు కోరారు. మజీద్ కమిటీ ప్రతినిధులు అయూబ్ ,రంజాన్ లాల్ బాయ్, సత్తార్,బషీర్ , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారిబాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు,

ఆపిల్ కిడ్స్ పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చదువువెంకటరెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .అనంతరం విద్యార్థిని విద్యార్థులు గణిత ప్రాజెక్టు వర్క్ చేసుకొని వివిధ గణితంలో ఉన్నటువంటి ఇన్స్టుమెంట్ చేసుకొని రావడం జరిగింది అనంతరం పాఠశాల లోగణిత బోధన చేస్తున్నటువంటి శ్రీమతి రాజమణి పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం భూలక్ష్మి గౌతమి జేబా ఫౌజియ చామంతి రజిత పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

చురకలు విలేఖరి బుగ్గారం ,డిసెంబర్ 21 : శుక్రవారం రోజు జగిత్యాల కు చెందిన జలగం ఉమేష్ కులం SC మాదిగ బుగ్గారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన దరఖాస్తు పై బుగ్గారం గ్రామానికి చెందిన జక్కుల లింగయ్య అలియాస్ లింగారెడ్డి పైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయనైనది. ఫిర్యాదు యొక్క యజమాని వల్లెపు మొగిలి కులం వడ్డెర కి చెందిన వ్యవసాయ భూమిలో నిందితుడు అక్రమంగా ప్రవేశించి, వాటర్ పైపులు జెసిబి తో తవ్వి డ్యామేజ్ చేసి ఆ వ్యవసాయ భూమిలోని పామాయిల్ చెట్లని కాల్చినాడని అడ్డు వెళ్లిన ఫిర్యాదుని కులం పేరుతో దూషించినాడని మరియు ఆస్తి నష్టం జరిగిందని ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్కుల లింగారెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్

చురకలు విలేఖరి కరీంనగర్ టౌన్ డిసెంబర్ 21 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, శనివారం నగరంలోని హుస్సేనీపురాలోని మదర్సా ఇస్లాహిల్ బనాత్ లో మజ్లీస్ తహాఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయా ధార్మిక పండితుడు, మౌలానా, ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్, కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ముఫ్తి ఘియాస్ మోహి యుద్దీన్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్న లిజం రంగంలో మాత్రమే కాకుండా ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్స రాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యం లో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో ఉపాధ్యక్షుడు అహ్మద్ హిష్జి, ప్రధాన కార్యదర్శి కలీమ్ షరీఫ్, సభ్యు లు అబ్దుల్ రాఫె, హాఫీజ్ అబ్దుల్ హామీ ద్, ఆమెర్ షూజ మస్జిద్ ఇమాం ముఫ్తి ముసేబ్ తదితరులు ఉన్నారు.

మెడికల్ కాలేజీకి శరీర దానం..!

- నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు
- సమాజం పట్ల బాధ్యతను చాటుకున్న కుటుంబం
- గౌరవంగా స్వీకరించిన సిమ్స్ అనాటమీ విభాగం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : నేత్రాదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడం తోపాటు.. వైద్య కళాశాలకు శనివారం సింగరేణి మాజీ కార్మికుని మృతదేహాన్ని దానం చేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకొని స్ఫూర్తిగా నిలిచారు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మృతుని కుటుంబ సభ్యులు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్(59) అనే మాజీ సింగరేణి కార్మికుడు, అనారోగ్య కారణాలతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. భర్తను కోల్పోయిన విషాదంలో ఉన్న సింగరేణి డిస్పెన్సరిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న మృతుని భార్య ఏవీ.రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినీషా – అవినాష్, కూతురు అశ్విని సమాజహితం కోసం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి... సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మృతుని నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో సేకరించి, నేత్రాలను హైదరాబాద్ కు తరలించారు. అలాగే వైద్య విద్య పరిశోధనకు దోహదపడాలని మెహన్ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు, రామగుండం సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు, ఇద్దరికి చూపునిచ్చి ఆయన చూపును సజీవంగా ఉంచారని, అలాగే వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడేలా మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన విషాదంలో కూడా కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయమన్నారు. పార్థివ దేహాన్ని స్వీకరించిన అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్పన, టెక్నీషియన్లు లక్ష్మణ్ కుమార్, సిద్ధార్థ, తిరుపతితోపాటు కాలేజీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు గౌరవ వందనం చేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, యోగేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరములు, పట్టణ కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, మృతుని బంధువులు అవినాష్, శ్రీనివాసులు, ద్వరకనాథ్, కోటేశ్, మున్నా, లెనిన్ తదితరులు పాల్గొన్నారు. నేత్రాదానం, దేహాదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి మేర్గు భిష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

ఘనంగా పాఠశాలల్లో గణిత, ధ్యాన దినోత్సవం

చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 21 : ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త సర్ శ్రీనివాస రామానుజన్ జన్మ దినం పురస్కరించుకొని శని వారం వెల్గటూర్ ఉమ్మడి మండలం వివిధ పాఠశాలల్లో గణితదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మోడల్ స్కూల్ కుమ్మరిపల్లి,ప్రాథమిక పాఠశాల గుల్లకోట, ఉన్నత పాఠశాల ఎండపల్లిలో గణిత దినోత్సవా న్ని జరుపుకున్నారు. విద్యార్థు లు వివిధ రకాల గణిత నమూ నాలు ,చార్టులు తయారు చేసి ఉత్సాహంగా ఉత్సవంలో పాల్గొ న్నారు. గణిత శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను మానవ మనుగ డలో గణితశాస్త్ర ప్రాము ఖ్యత ఎంతో ఉన్నదని ప్రపంచ గణిత శాస్త్ర విజ్ఞానంలో ఆర్య భట్ట, రామానుజన్ అనేకమంది గణిత శాస్త్రంలో భారతీయుల యొక్క ఘనతనుచాటిచెప్పడం జరిగిందని గుల్లకోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి విద్యార్థుల కు వివరించారు.మోడల్ స్కూల్ కుమ్మరి పల్లె లో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించి గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలను గణిత శాస్త్ర అధ్యాప కులు ప్రశాంత్, ఐలయ్య విద్యా ర్థులకు వివరించారు. గణిత శాస్త్రం పట్ల విద్యార్థులకు మక్కువ పెరిగే విదంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ కోరారు. గుల్లకోటలో ఉపాధ్యాయులు రమాదేవి, ప్రశాంత్, నరేష్ కుమార్, కృష్ణారెడ్డి, విద్యార్థులతో ఆకట్టుకునే విదంగా గణిత నమూనాలు తయారు చేయించారు.ఇదేవిదంగా ఎండపల్లి ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు యోగా, ధ్యానం కు సంబంధించి అవగాహన కల్పించారు.

ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు



చురకలు విలేకరి వీణవంక డిసెంబర్ 21 : వీణవంక మండలంలోని ఘన్మకుల మోడల్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగాశనివారం ముందస్తు గా ఘన్మక్ల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది .అదేవిధంగా విద్యార్థులకు మ్యాథ్స్ పై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోయిాజ్ బేగ్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కిషన్ దాస్, హలీమాబీ , సందీప్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా మానేరు అనంతరెడ్డి జన్మదిన వేడుకలు

MANAIR
HAPPY NATIONAL MATHEMATICS DAY

చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21 : కరీంనగర్, జగిత్యాలలోని మానేరు విద్యాసంస్థల, వ్యవస్థాపకులు, చైర్మన్ కడారి అనంతరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉదయం విద్యాసంస్థలలో అనంతరెడ్డి చిన్నారి విద్యార్థులతో కలిసి కేక్ ను కట్ చేశారు. అదే విధంగా శాతవాహన లయన్స్ క్లబ్ శాతవాహన , ఒలంపిక్ సంఘం, పలు క్రీడా సంఘాల ఆధ్వర్యంలో అనంతరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పుష్పగుచ్చాన్నిచ్చి, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్ల అధ్యక్షులు లయన్ చెన్నమనేని రామ్ మోహన్ రావు, కోశాధికారి లయన్ పచ్చునూరి సురేందర్, రీజియన్ సెక్రటరీ లయన్ కోట సత్యం, లయన్ చిలగాని తిరుపతి, లయన్ చొల్లేటి బుచ్చిరెడ్డి, ఒలంపిక్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రెజ్లింగ్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డితో పాటు క్రీడా సంఘాల భాద్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పేరపల్లిలో కుటుంబ దత్తత కార్యక్రమం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : కమాన్ పూర్ మండలం పేరా పల్లి గ్రామంలో సింగరేణి మెడికల్ సైన్స్ కాలేజీ విద్యార్థులు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రామగుండం ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు ఆదేశానుసారం 150 మంది వైద్య విద్యార్థులు ప్రతి వైద్య విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని మూడు సంవత్సరాల పాటు వారికి వైద్య సేవలు అందిస్తూ వైద్య సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్యాలు ఆరోగ్య సమస్యలు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి , డాక్టర్ కావ్య రాసన్, ప్రేమలత నాగరాజు, ఏఎన్ఎం బాల భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భావి గణిత శాస్త్రవేత్తలుగా ఎదిగి..దేశ సేవ చేయాలి

-మానేరు విద్యాసంస్థల అధిపతి డాక్టర్ కడారు అనంతరెడ్డి పిలుపు

-మానేరు విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కరీంనగర్ డిసెంబర్ 21 : విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవ చేయాలని..విద్యార్థుల నైపుణ్యం ప్రదర్శించేందుకు మాథ్స్ ఫెయిర్ లు వేదిక కావాలని మానేరు విద్యాసంస్థల అధిపతి డాక్టర్ కడారు అనంతరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని మంకమ్మ తోటలోని సాయి మానేరు హైస్కూల్లో పద్మా నగర్ మానేరు సీబీఎస్సీ క్యాంపస్ లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా, గణిత ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ కడారు అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు మాథ్స్ ఫెయిర్ లాంటి వేదికలు ఎంతగానే తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విషయలను అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఏదో ఓ రంగంపై ఆసక్తి ఉంటుందని దాని గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారిలోని ప్రతిభను గుర్తించాలన్నారు. ప్రతి విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయలను ఆకళింపు చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ సునీత రెడ్డి మాట్లాడుతూ'భవిష్యత్తులో సాధించబోయే విజయాలకు సజనాత్మకత అనేది తాళం చెవిలాంటిదని.. ప్రాథమిక దశలోనే విద్యార్థులలోని సజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని..' అని గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ వ్యాఖ్యానించారని చెప్పారు. ఆదిశగా సాగే ప్రయత్నాల్లో భాగంగానే మానేరు విద్యాసంస్థల్లో విద్యార్థుల్లో సృజనను వెలికితీసేందుకు, ప్రతి ఏటా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మాథ్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. మాథ్స్ లో వినూత్నమైన ప్రయోగాలతో విద్యార్థులూ తమలోని సజనాత్మకతను చాటుకుంటున్నారని వివరించారు. దాదాపు 500కు పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాయి మానేరు హై స్కూల్ ప్రిన్సిపల్ సరితా రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కాంట్రాక్టు కార్మికునికి ఐఎన్టీయూసీతోనే లాభం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : ప్రతి కాంట్రాక్టు కార్మికునికి ఐఎన్టియుసి తోనే లాభం జరుగుతుందని ఆర్ జి త్రీ ఇంచార్జి ఉదుత శంకర్ యాదవ్, ఆర్జీ3 మహిళా ఇన్చార్జి శ్రీమతి రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి, మల్లూరి మల్లారెడ్డి అన్నారు. శనివారం రామగిరి మండలం సెటినర్ కాలనీలోని శ్రీపాద ఐ ఎన్ టి సి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల లేరని మోసం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కాంట్రాక్టు కార్మికులకు ఐదువేల రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని జీతభత్యాలు కూడా కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జన ప్రసాద్ రానున్న రోజుల్లో జీతాలు పెంచడం జరుగుతుందని తెలిపారు. ఇది గమనించిన ఇతరత్రా యూనియన్లు ఉనికి కోసం పాటుపడుతున్నాయని జీతాలు పెంచుతారన్న యూనియన్లు ఉనికి కోసమే కాంట్రాక్ట్ కార్మికులను నిరసన కార్యక్రమానికి తీసుకెళ్లడం చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల్లో జీతాలు పెంచడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కాంట్రాక్ట్ కార్మికులు ఐఎన్టీయు సీలో చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్పి ఫిట్ సెక్రెటరీ పంచాల కృష్ణమూర్తి ఓసి టు సెక్రటరీ రథం రాజేశం అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పులి శ్రీనివాస్ ఓ సి పి వన్ ఇంచార్జి దాసరి శ్రీకాంత్ మరియు దుర్గం శంకర్ బాణేష్ నవీన్ సతీష్ గొర్రె మల్లయ్య పాల్గొన్నారు.

గల్ఫ్‌కు పంపిస్తామని ఏజెన్సీ మోసం

-పాస్ పోర్టు తీసుకొని మూడు నెలలుగా కాలయాపన

చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 21 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకులు మెట్పల్లి పట్టణానికి చెందిన శివకుమార్ అనే యువకుడిని ఉపాధి నిమిత్తం వారం రోజుల్లో దుబాయ్కు పంపిస్తామని చెప్పి ఓరిజినల్ పాస్పోర్టు తీసుకున్నారు. అయితే శివకుమార్ తన పాస్పోర్టు ఇచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఆ నిర్వాహకులు మాత్రం రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు. ఏజెన్సీ నిర్వాహకుల మాటలకు విసిగిపోయిన శివకుమార్ శనివారం తన పాస్పోర్టు తనకు ఇవ్వాలని కోరగానిర్వాహకులు పాస్పోర్టు తిరిగి ఇవ్వడానికి రూ.20వేల డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు శివకుమార్ మెట్పల్లి పట్టణ ఎంఐఎం అధ్యక్షుడు అఖిల్, పట్టణ ఎంఐఎం కౌన్సిలర్ రజీఉద్దీన్ తో కలిసి ఏజెన్సీ నిర్వాహకులను నిలదీసి ఏజెన్సీ కార్యాలయంలో ఆందోళన చేపట్టగా, శివకుమార్ పాస్పోర్టును నిర్వాహకులు సోమవారం తిరిగి ఇస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

-కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి

చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబరు 21 : సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల డివిజన్ ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 టేబుల్ క్యాలెండర్లను, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ రచించిన వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాలను ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ 2025 డైరీలను ఆర్డీవో జీవాకర్ రెడ్డి,కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేశ్ కుమార్ లకు కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.రాజమని, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారినల్ల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

రాగినేడు గ్రామ అధ్యక్షులుగా కొయ్యడ రమేష్

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్)సమావేశం తాపీ మేస్త్రీలు సెంట్రింగ్ మేస్త్రీలు శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలో నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ కమిటీలతోటే సంఘం బలోపేతం జరుగుతుందన్నారు.కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలన్నారు వెల్ఫేర్ బోర్డు నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి కార్మికునికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. తద్వారా నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా కొయ్యడ రమేష్, ఉపాధ్యక్షులుగా యలగం సాది, దండవేణి మల్లేష్, జాయింట్ సెక్రటరీగా గుండ సంజీవ్, జనరల్ సెక్రెటరీ బూస శ్రీనివాస్, క్యాషియర్ బుస నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా చిలకలపల్లి రవీందర్,ఈదునూరి విష్ణు, గట్టు రాములు, తోనూరి చందు, తోనూరి సురేష్, నియమింపబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి విజయ్, నగునూరి సంపత్, మాజీ సర్పంచ్ నాగపురి తిరుపతి లీలావతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కుక్క మల్లేష్, ఉపాధ్యక్షులు కృదాసి శ్రీనివాస్,ఆవునూరి సతీష్,కొండ బత్తుల సతీష్, పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి

-ఆర్డీవో సురేష్

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 21 : ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. మంథని డిఏఓగా పనిచేసే అంతర్గాంకు తహసిల్దారుగా బదిలీ అయిన తూము రవీందర్ ను ఆర్డిఓ కార్యాలయంలో ఘనంగా సర్వారించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రవీందర్ డీఈవోగా ఉండా సమయంలో అటు ప్రజల సమస్యలు ఇటు ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో ముందున్నారని అన్నారు. అలాగే అధర్గాం ఆర్డీవో గా ప్రజలకు సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యాశకు పోయి నిలువు దోపిడీకి గురైన మహిళ

-గుప్తానిధుల పేరుతో రూ. 45 లక్షలు కాజేసిన కేటుగాడు

చురకలు విలేకరి, మల్యాల, డిసెంబర్ 21 : అత్యాశకు పోయిన ఓ మహిళను ఓ వ్యక్తి నిలువు దోపిడీ చేశాడు. మల్యాల ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కొండగట్టు దిగువ ప్రాంతానికి చెందిన ఓ వద్దకు ఒక అపరిచిత వ్యక్తి వచ్చి నాది సూర్యాపేట జిల్లా అని చెప్పి ఫోన్ లో అతని ఆధార్ కార్డు కూడా చూపించి ఈమెను మాటల్లో దింపాడు. చుట్టుప్రక్కల ప్రాంతంలో చాలా గుప్తనిధులు ఉన్నాయని డబ్బులు పెట్టుకొని పూజలు చేయించుకుంటే తీసి ఇస్తా అని సదరు మహిళను నమ్మించాడు. నమ్మిన మహిళా నుండి కొంత కొంతగా మొత్తం రెండు సంవత్సరాల కాలంలో రూ.45 లక్షల రూపాయలు తీసుకోని ఒకచోట తవ్వి ఒక కుండ తీసి అందులో దూరం నుండి మహిళకు బంగారు బిళ్ళలు చూపించాడు. పూజ చేసిన అనంతరం మీకు ఇస్తా అని చెప్పి మోసగించి వెళ్లాడని, బాధితురాలు చేసిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి వ్యక్తి గురించి విచారించగా మోసం చేసిన వ్యక్తి సూర్యాపేట జిల్లాకు చెందినవాడని, అతడు పరారీలో ఉన్నాడని ఎస్సై తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 21 : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం పెగడపెల్లి మండల కేంద్రంలో పలు వార్డు లలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి కలెక్టర్ దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రఘు వరుణ్ , తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

-జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 21 : వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళు, కూతుర్లు, మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో పెగడపల్లి మండలం దివి కొండ గ్రామానికి చెందిన ఏనుగందుల వెంకటి,పెగడపల్లి మండలం మ్యాక వెంకయ్యపల్లి గ్రామానికి చెందిన మ్యాక సుగుణ మ్మ,జగిత్యాల పట్టణంకు చెందిన బొల్లారపు నర్సమ్మ ల ఫిర్యా దులపై వారి కొడుకులను, కూతుర్ల ను,కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశా రు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల,కోడళ్ల, కూతుర్ల, వాంగ్మూలం లను విని సాక్ష్యా ధారాలను పరిశీలిం చారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను , హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయ ఏవో.తఫజుల్ హుస్సేన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనాథం, వెల్మల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.

జూనియర్ అసిస్టెంట్ నుండి

అసిస్టెంట్ డైరెక్టర్ వరకు ప్రమోషన్లు ఇవ్వండి

మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

చురకలు విలేఖరి హుజూరాబాద్, డిసెంబర్,21: తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఏవో లకు వెంటనే అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ వైద్య విధాన పరిషత్ జాయింట్ సెక్రటరీ ఎం శ్రీదేవి లకు తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శనివారం రోజు హైదరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ కు రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. చాలా సంవత్సరాలుగా వైద్య విధాన పరిషత్తులో సుప్రింటెంట్లకు కూడా ఏవో ఖాళీగా ఉన్న పోస్టులలో వెంటనే సుప్రింటెంట్లకు ఏవో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ ఎం శ్రీదేవి వెంటనే చొరవ తీసుకొని ప్రమోషన్లు ఇవ్వడానికి మా వంతు కృషి చేస్తామని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో డాక్టర్లకు మరియు స్టాఫ్ నర్స్ లకు ప్రతి ఒక్కరికి ప్రమోషన్లు ఇచ్చినప్పుడు అలాగే తెలంగాణ రాష్ట్రం లో వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వరకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని వారికి ఇచ్చిన రిప్రెసెంటేషన్లో విజ్ఞప్తి చేశారు

పౌష్టికాహారంతోనే విద్యార్థుల్లో మేధాశక్తి వృద్ధి

చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 21 : పౌష్టికాహారంతోనే విద్యార్థుల్లో మేధాశక్తి వృద్ధి చెందుతుందని మండల పంచాయతీ అధికారి సుష్మ అన్నారు.శనివారం రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి సుష్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు మంచి ఆహారం అందించటం తల్లి దండ్రుల బాధ్యత అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన పలు వంటకాలను పరిశీలించి ఉత్తమ వంటకాలు తయారు చేసిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పాఠశాలవిద్యా కమిటీ చైర్ పర్సన్ బొప్పారపు మానస,ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమిత్ షా బేషరుతుగా క్షమాపణ చెప్పాలి

చురకలు విలేకరి, మల్యాల, డిసెంబర్ 21 : పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరుతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నాయకులు మాట్లాడుతూ బీజేపీ నాయకులకు అంబేద్కర్ అంతే గౌరవం లేదని, పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం శంకర్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు

JAGTIAL DISTRICT
TABLE TENNIS ASSOCIATION

చురకలు విలేకరి, మల్యాల, డిసెంబర్ 21 : మల్యాల ఎక్స్ రోడ్డులోని ఎన్.ఎస్.వి ఆల్ఫోర్ స్కూల్ లో టేబుల్ టెన్నిస్ జిల్లా స్థాయి పోటీలు అసోసియేషన్ అధ్యక్షుడు ఆమెటి అశోక్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని 60 మంది విద్యార్థులు వివిధ పాఠశాల నుండి పోటీలకు హాజరు కాగా ముఖ్య అతిథిగా కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జూడో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రిపెల్లి శ్రీనివాస్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గెలుపొందిన క్రీడాకారులు ఈనెల ఈ చివరి వారంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు ఆల్ఫోర్స్ పాఠశాలలో జరుపడానికి అవకాశం కల్పించిన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్. వి.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ అనూషలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పోడేటి శ్రీకాంత్, పిఈటిలు బి మహేష్, నరేష్, పి.మహేష్ పాల్గొన్నారు.